

హైదరాబాద్ వార్త

# మోత మోగింది



- దీపావళికి అధికంగా పేలిన టపాసులు
- శృతిమించిన శబ్ద, వాయు కాలుష్యం
- గతేడాదితో పోలిస్తే పెరిగిన కాలుష్యం
- అన్ని ప్రాంతాల్లోనూ పరిమితికి మించిన 'ధ్వని'



హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త : నగరంలో ఈసారి దీపావళికి టపాసుల మోత మోగింది. బాణసంచా వినియోగం గతేడాది కంటే అధికమైంది. ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు పలు ప్రాంతాల్లో చిన్నారులు, యువత, పెద్దలు అన్నతేడాలేకుండా అన్నివర్గాలవారు ఆకాశంలో రంగురంగుల హరివిల్లును ఏర్పరిచే మతాబులుకాల్చారు. వీటితోపాటు అధిక శబ్దాలు వెలువడే టపాసులు పేల్చడంతో పలు ప్రాంతాల్లో 90 నుంచి 100 డెసిబుల్స్ పైగా శబ్ద కాలుష్యం నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి ప్రాథమిక అధ్యయనం తెలిపింది. నగర వ్యాప్తంగా వివిధ రకాల మతాబుల పేలుళ్లతో సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ తదితర కాలుష్య కారకాల మోతాదు కూడా పెరిగినట్లు స్పష్టమైంది. రెసిడెన్షియల్, ఇండస్ట్రియల్, కమర్షియల్..ఇలా అన్ని ప్రాంతాల్లోనూ పరిమితికి మంచి ధ్వని కాలుష్యం నమోదు కాగా, గాలిలో కాలుష్య ఉద్గారాల పరిమితి పెరిగింది. ఈ మేరకు కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) అధికార వర్గాలు దీపావళికి సంబంధించిన ప్రాథమిక సమాచారం వెల్లడించారు. నివాస ప్రాంతాల్లో గతేడాది ధ్వని కాలుష్యం సరాసరి ( ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 74 డెసిబెల్స్ నమోదైతే..ఈసారి అది 100 డెసిబెల్స్‌కు పెరిగింది. నిబంధనల మేరకు రెసిడెన్షియల్ ప్రాంతాల్లో 65 డెసిబెల్స్‌కు మించరాదు. వాణిజ్య ప్రాంతాల్లో గతేడాది 81 డెసిబెల్స్ నమోదైతే.. ఈసారి 92 డెసిబెల్స్‌కు పెరిగింది. వాస్తవానికి ఈ ప్రాంతాల్లో 65 డెసిబెల్స్‌కు మించరాదు. ఇక పారిశ్రామిక ప్రాంతాల్లో రాత్రి 10 గంటల తర్వాత టపాసుల మోతమోగిందని పిసిబి వర్గాలు పేర్కొంటున్నాయి. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 64 డెసిబెల్స్ ఉంటే.. ఆ తర్వాత రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు 91 డెసిబెల్స్‌కు పెరిగింది. సల్ఫర్ డై ఆక్సైడ్ క్యూబిక్ మీటరు గాలిలో 80 మైక్రోగ్రాములు మించరాదు. టపాసులు అత్యధికంగా కాల్చినప్పుడు క్యూబిక్ మీటరు గాలిలో సల్ఫర్ డై ఆక్సైడ్ 450-500 మైక్రోగ్రాములకు చేరుకుంటుంది. దీంతో ఊపిరితిత్తులకు హాని కలుగుతుంది. బ్రాంకైటిస్ తీవ్రమైన దగ్గు తప్పదు. ఇక నైట్రోజన్ ఆక్సైడ్ పరిమితి క్యూబిక్ మీటరు గాలికి 80 మైక్రోగ్రాములు మించరాదు. టపాసులు అత్యధికంగా కాల్చినప్పుడు దీని మోతాదు క్యూబిక్ మీటరు గాలిలో 450-500 మైక్రోగ్రాముల వరకు పెరుగుతుంది. దీంతో కళ్లు ముక్కు మండుతాయి. శ్వాసకోశాలకు తీవ్ర చికాకు కలుగుతుంది. శ్వాసకోశ, బ్రాంకైటీస్, చికాకును కలిగించే సల్ఫర్ డయాక్సైడ్, కళ్లు, ముక్కు మండేలా చేసే ఆక్సైడ్స్ ఆఫ్ నైట్రోజన్ సాధారణ రోజుల్లో కంటే దాదాపు రెట్టింపు స్థాయిలో నమోదైందని పిసిబి వర్గాలు పేర్కొంటున్నాయి.

**ఓవైపు కాలుష్యం పెరగ్గా..**

మరో వైపు టపాసుల విక్రయాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాలుష్యం తీవ్ర స్థాయిలో నమోదు కావడానికి కారణం గాలిలో తేమ శాతం ఎక్కువా ఉండడమేనని తెలుస్తోంది. గాలిలో తేమశాతం ఎక్కువగా ఉన్నప్పుడు టపాసుల నుంచి వెలువడే కాలుష్య ఉద్గా రాలు త్వరలో గాలిలో కలసిపోయే ఆస్కారం ఉండదు. దీంతో ఆయా ప్రాం తాల్లో చుట్టుముట్టడంతో కాలుష్యం ఎక్కువగా నమోదైందని పేర్కొంటున్నారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌ను పరిశీలిస్తే అత్యధికంగా సనత్‌నగర్‌లో 361, బొల్లారంలో 300 నమోదైంది. ఈ మేర స్థాయి ఆరోగ్యానికి హానికరమని వైద్యులు కూడా పేర్కొంటున్నారు.



బిర్లా ప్లానిటోరియం వద్ద సూర్యగ్రహణాన్ని వీక్షిస్తున్న ప్రజలు



# చలి పెరిగింది.. విద్యుత్ డిమాండ్ తగ్గింది

**గృహాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో తగ్గిన వినియోగం**

**42 ఎంయూల పడిపోయిన విద్యుత్ వాడకం**

**ఈనెలలో అత్యధికంగా 55 మిలియన్ యూనిట్లు నమోదు**



హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త : చలితీవ్రత పెరుగుతుండటంతో విద్యుత్ డిమాండ్ తగ్గిపోతుంది. గత కొద్దిరోజుల వరకు వర్షాలు పడటం ఆతర్వాత చలి ప్రారంభం కావడంతో విద్యుత్ డిమాండ్ రోజుకింత తగ్గుతూ వస్తుంది. గకొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు క్షీణిస్తుండటం సాధారణ రోజుల్లో కంటే మధ్యాహ్నం తర్వాత చలి ఎక్కువగా ఉంటుంది. మధ్యాహ్నం ఒకటిరెండు గంటలకు మినహాయిస్తే సాయంత్రం నుంచి విపరీతమైన చలి ఉంటుంది. దీంతో అటు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లోనూ, సినిమాహాళ్లు, మాల్స్‌వంటి ప్రదేశాల్లో ఏసీలను, ఫ్యాన్లు వంటివి పూర్తిగా ఆపేస్తున్నారు. అక్టోబరు నెలలో అత్యధికంగా ఈనెల 21న 55ఎంయూలు నమోదుకాగా అత్యల్పంగా ఈనెల 25న (మంగళవారం) 42ఎంయూలకు చేరింది. గత వారంరోజుల్లో విద్యుత్ డిమాండ్ పరిశీలిస్తే ఈనెల 24న 43.2, 23న 45.1, 22న 49.6, 21న 55.0, 20న 54.5, 19న 54.7గా ఉంది. చలితీవ్రత ఇలాగే ఉంటే మరికొద్దిరోజులపాటు పరిస్థితి ఇలానే ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. గ్రేటర్‌లో తొమ్మిది సర్కిళ్లలో గృహాకేటగిరీతోపాటు చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, హెచ్‌టీ కనెక్షన్లు మొత్తంగా 56లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. సాధారణంగా ప్రతినెలా నగరంలో 55-60మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం రికార్డవుతుంది. చల్లబడిన వాతావరణంతో సాధారణం కంటే 10మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం తక్కువగానమోదవుతుంది. సైబర్‌సిటీ సరూర్‌నగర్, హబ్సిగూడ, రాజేంద్రనగర్, మేడ్చల్, సికింద్రాబాద్, బంజారాహిల్స్ సర్కిల్పరిధిలో విద్యుత్ వినియోగం తగ్గింది. ప్రధానంగా 44.94 లక్షల గృహకనేక్షన్లలో వారంరోజులు 20-30 శాతం విద్యుత్ వినియోగ తగ్గిపోయిందని దీని ప్రభావంతో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పడిపోయిందని విద్యుత్‌రంగ నిపుణులు తెలుపుతున్నారు.

**పెరుగుతున్న అంతరాయాలు..** గ్రేటర్‌లో చిన్న చిన్న కారణలకే అంతరాయాలు భారీగా నమోదవుతున్నాయి. శివారు ప్రాంతాల్లో గంటరెండు గంటల పాటు సరఫరాలో అంతరాయాలు చోటు చేసుకుంటున్నాయి. గ్రేటర్‌లో 24గంటలపాటు నిరంతం విద్యుత్ సరఫరా చేస్తే డిస్కంకు ఆదాయం పెరుగుతుందని, విద్యుత్ వినియోగం తగ్గితే డిస్కంకు బిల్లులు తగ్గుతాయని అధికారులకు చెబుతున్నారు. విద్యుత్ అంతరాయాలు పూర్తిస్థాయిలో తగ్గించేందుకు ఒక్కో ఫీడర్‌కు రెండులైన్లనుంచి విద్యుత్‌సరఫరా అందిస్తోంది. లైన్లలో ఎక్కడ సమస్యలు తలెత్తినా మరోలైన్‌నుంచి విద్యుత్ సరఫరా చేసేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూ డిస్కం విద్యుత్ డిమాండ్ పడిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.



బిర్లామందిర్



హిమాయత్‌నగర్ టిటిడి

# సూర్యగ్రహణంతో ఆలయాలు మూసివేత

హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త : సూర్యగ్రహణం కారణంగా నగరంలో ఆలయాలు మూసివేశారు. 22 ఏళ్ల తర్వాత అరుదైన కేతుగ్రస్త పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుం డటంతో ఆలయాలు మూసివేశారు. మంగళ వారం సాయంత్రం 4.29 గంటలకు ప్రారం భమై..1.15 గంటల పాటు గ్రహణం కొనసాగనుంది. శ్రీనగర్‌కాలనీ, హిమా యత్‌నగర్ లిబర్టీ, జూబ్లీహిల్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు, చిక్కడపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి టెంపుల్, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్, సంఘీ టెంపుల్, బిర్లా టెంపుల్, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి టెంపుల్, జూబ్లీహిల్స్ పెద్దమ్మటెంపుల్, కట్టమైసమ్మ టెంపుల్, పాతబస్తీ భాగ్యలక్ష్మీ టెంపుల్, బల్కంపేట ఆలయాలు, చిలుకూరు బాలాజీ టెంపుల్, నల్లకుంటలోని శ్రీశృంగేరి శంకరమఠం ఆలయాలు మూసివేయబడ్డాయి. తిరిగి బుధవారం ఆలయాలు తెరుచుకోనున్నాయి. పుణ్యాహవచనం, ఆలయ శుద్ధి అనంతరం భక్తులకు దైవదర్శనం మొదలవుతుంది. ఇక..ఈ గ్రహణం సాయంత్రం పూట ఏర్పడుతుండటంతో అర్చక పండితుల సలహాల మేరకు పలువురు మధ్యాహ్నం 3 గంటల వరకు రాత్రి 10 గంటల వరకు ఆహార నియమాలు పాటించారు.

**సూర్యగ్రహణంతో టిటిడి శ్రీవారి దేవాలయం మూసివేత**

**సైఫాబాద్..** అశ్వయుజ మాసం బహుళపక్ష అమావాస్య స్వాతి నక్షత్రంలో సూర్యగ్రహణం మంగళవారం సంభవించడంతో హిమాయత్‌నగర్‌లోని లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంకు తాళం వేశారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి ఏడున్నర గంటల వరకు దేవాలయం తలుపులు మూసివేయడం జరిగింది. అనంతరం దేవాయంలో శుద్ధి కార్యక్రమం జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారికి నైవైద్యం సమర్పించడం జరిగింది. భక్తులకు దర్శనం కలగజేయలేదు.

# గ్రహణం పట్టి వీడిన వాట్సాప్

**ప్రపంచ వ్యాప్తంగా రెండు గంటల పాటు నిలిచిపోయిన వాట్సాప్ సేవలు**

గచ్చిబౌలి, అక్టోబరు 25 ప్రభాతవార్త : ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్‌కు మంగళవారం గ్రహణం పట్టి వీడింది. మధ్యాహ్నం ఒక్కసారిగా వాట్సాప్ సేవలు నిలిచిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రెండు గంటల పాటు సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు అయోమయానికి గురయ్యారు. వాట్సాప్ మెసేజింగ్ యాప్ ప్రజల రోజువారి జీవితంలో భాగంగా మారిపోయింది. ప్రతి విషయానికి వాట్సాప్‌పై ఆధారపడే ప్రజలు ఒక్కసారిగా యాప్ కార్యక్రమాలు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంగళవారం మధ్యాహ్నం 12.30 నుంచి వాట్సాప్ సేవలు స్థంభించాయి. కార్యకలాపాలు మొత్తం స్థంభించి, ఎటువంటి మెసేజ్‌లు వెళ్లకపోవడం, స్టేటస్‌లు అప్‌లోడ్ కాకపోవడం, వాట్సాప్ కాల్స్ సైతం కలువకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాల్లో ఈ సమస్య వచ్చినట్లు సమాచారం. దాదాపు రెండు గంటల అనంతరం తిరిగి 2.21 గంటలకు సేవలు తిరిగి ప్రారంభం కావడంతో వినియోగదారులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రముఖ మెసేజింగ్ యాప్‌గా ఉన్న వాట్సాప్ నేడు ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది ఉపయోగిస్తున్నారు. ప్రతి చిన్న విషయానికి వాట్సాప్ మీద ఉపయోగపడే వినియోగదారులు సేవలు రెండు గంటల పాటు స్థంభించడంతో తీవ్ర గందరగోళానికి గురయ్యారు. వాట్సాప్ ప్రారంభించిన నాటి నుంచి గతంలో అనేక సార్లు నిమిషాల వ్యవధిలో సేవలకు అంతరాయం కలిగినా, రెండు గంటల పాటు సేవలు నిలిచిపోవడం ఇదే మొదటిసారి అని వినియోగదారులు తెలిపారు. ఏ చిన్న సమాచారాన్ని ఒకరి నుంచి మరొకరికి షేర్ చేయాలన్నా నేడు వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నారు. సమాజంలోని అన్ని రంగాలకు చెందిన వారు వాట్సాప్‌నే ప్రధాన మెసేజింగ్ యాప్‌గా వాడుతున్నారు. ముఖ్యంగా నగరంలోని పాఠశాల విద్యార్థుల నుంచి యువత, ఉద్యోగులు, ప్రభుత్వ రంగాలకు చెందిన వారు, రాజకీయ నాయకులు సైతం సమాచార మార్పిడికి వాట్సాప్‌నే వాడుతుండడంతో గందరగోళానికి గురయ్యారు. దాదాపు రెండు గంటల తరువాత సేవలు తిరిగి ప్రారంభమయ్యాయని వాట్సాప్ మాతృసంస్థ మేటా తెలియజేసింది.

**గందరగోళానికి గురయ్యాం: గృహిణి లత**



వాట్సాప్ సేవలు మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా నిలిచిపోవడంతో గందరగోళానికి గుర య్యాం. కుటుంబ సభ్యుల మధ్య ఏ చిన్న సమాచారం షేర్ చేసుకోవాలన్నా వాట్సాప్‌ను ఉపయోగి స్తుండడంతో సమాచార బదిలి నిలిచిపోయింది. ఇంటర్నెట్ డేటా సరిచూసుకోవడం, ఫ్లయిట్ మోడ్ చెక్ చేసుకున్నా... వాట్సాప్ పనిచేయలేదు. చివరికి సమాచార మాధ్యయాల ద్వారా వాట్సాప్ సేవలు నిచిపోయాయని తెలుసుకున్నాం.

**సమాచారం షేర్ చేయడంలో ఇబ్బంది: ఇంజనీరింగ్ విద్యార్థి లింగారెడ్డి**



ఒక్కసారిగా నిలిచిపోయిన వాట్సాప్ సేవలతో సమాచారం షేర్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదు ర్కొన్నాం. కళాశాలకు చెందిన సమాచారం షేర్ చేసుకోవడం కోసం ఉపయోగించే వాట్సాప్ గ్రూపు పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. వాట్సాప్ కాల్స్ సైతం పని చేయలేదు. కొద్దిసేపటి తరువాత తిరిగి పనిచేయడంతో సంతోషించాం.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు

వనస్థలిపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త: ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు యువకులు కారు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం ఎల్లమ్మ దేవాలయం సమీపంలో నివాసముండే సిహెచ్. సందీప్‌రెడ్డి (28) ప్రైవేటు ఉద్యోగి. ద్వారకామయినగర్‌లో నివాసముండే షేక్ యాసిన్ (28) ప్రైవేటు ఉద్యోగి. సందీప్‌రెడ్డి, యాసిన్‌లు మిత్రులు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో సందీప్‌రెడ్డి, యాసిన్‌లు డిన్నర్ చేయడానికి ఎల్‌బినగర్ వైపు యాసిన్ బైక్‌పై సందీప్‌రెడ్డి డ్రైవింగ్ చేస్తూ వెళుతున్నారు. పనామా సమీపంలోని కినారా గ్రాండ్ హోటల్ సమీపంలో యూ టర్న్ తీసుకుంటున్న కారును బైక్ అదుపు తప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న ఇద్దరు యువ కులకు తీవ్రగాయాలయ్యాయి. దారిన వెళ్లే ప్రజలు అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా సందీప్‌రెడ్డి అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. యాసిన్ తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నాడు. సందీప్‌రెడ్డి బంధువు డి.మహి పాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దీపావళి ప్రమోదంలో ప్రమాదం

**వెలుగుల పండుగ రోజే చూపును ప్రశ్నార్థం చేసుకున్న 19 మంది**

**నలుగురి కళ్లకు శస్త్ర చికిత్స చేసిన వైద్యులు**



ప్రమాదానికి గురైన బాధితులు అజయ్‌సింగ్, విజయానంద్, రాజీ, మహావీర్

నార్సింగి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : దివ్వెల పండగ దీపావళి రోజున కొందరు అజాగ్రత్తగా బాణాసంచను కాల్చి కళ్లకు గాయాలు చేసుకున్నారు. మరికొందరు తమ ప్రమేయం ఏమీ లేకున్నా ఇతరులు కాల్చిన బాణాసంచా శకటాలు వచ్చి కళ్లకు తగులడంతో చూపును కోల్పోయే ప్రమాదంలో పడ్డారు. ఇంటిల్లిపాది అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాల్సిన ఈ పర్వదినం వేడుకలు సరైన జాగ్రత్తలు పాటించని కారణంగా కొందరి కంటిచూపును ప్రశ్నార్థకంగా మార్చింది. బాణాసంచాను కాల్చే సమయంలో పేలని వాటిని మళ్లీ పేల్చేందుకు ప్రయత్నించవద్దని, కాళ్లకు చెప్పులు, కళ్లకు అద్దాలు పెట్టుకొని కాల్చాలని అనేకమార్లు దిన పత్రికలు, ప్రసార సాధనాలలో కంటి వైద్య నిపుణుల సలహాలు, సూచనలు ప్రసారం చేసినా ఫలితం ఆశించిన రీతిలో లేకపోయింది. ముఖ్యంగా చిన్న పిల్లలు బాణాసంచాను కాలుస్తుండగా ఖచ్చితంగా పెద్దలు దగ్గరగా ఉండాలని చేసిన సూచనలను చాలా మంది పట్టించుకోకపోవడం వలన ఈ సారి దీపావళి పర్వదినం నాడు కూడా చాలా మంది బాణాసంచాను పేలుస్తూ కళ్లకు గాయాలు చేసుకున్నారు. సోమ,మంగళ రెండు వారాల్లో బాణాసంచ పేల్చడం వలన కళ్లకు గాయాలై మొత్తం 50.మంది బాధితులు మెహిదీపట్నంలోని సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగం వివరించారు. వీరిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో అత్యవసరంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి, మా పరిశీలనలోనే ఉంచుకున్నామని తెలిపారు. మరో 19.మంది ఇన్‌పేషంట్లుగా ఉన్నారని, మిగితా 27.మంది ఔట్‌పేషంట్లని పేర్కొన్నారు. చాలా మందికి కళ్లవద్ద ఉన్న మృధువైన చర్మం పూర్తిగా కాలిపోవడంతో కళ్లు మూసుకునేందుకు సైతం అవస్థలు పడుతున్నారని, కొందరి కళ్ల నుంచి రక్తం, కన్నీళ్లు కారుతున్నాయన్నారు. అందరికి అత్యున్నతమైన వైద్యంను అందిస్తున్నామని, సాధ్యమైనంత వరకు అందరికి చూపును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం వివరించారు.

**బాణాసంచా బాధితులు..** బాణాసంచాను పేలుస్తూ కళ్లకు గాయాలు చేసుకున్న వారందరికి సరోజిని ఆసుపత్రిలో కంటి వైద్య నిపుణులు అత్యవసర చికిత్సలు అందజేస్తున్నారు. వీరిలో హైదరాబాద్ నగరంలోని మల్లేపల్లి ప్రాంతానికి చెందిన అజయ్‌సింగ్(25), యూసుఫ్‌గూడాకు చెందిన విజయానంద్(61), పురానాపూల్‌కు చెందిన మహావీర్(15), హయత్‌నగర్‌కు చెందిన రాజి(27)ల కళ్లకు బాణాసంచా శకలాలు బలంగా తాకి తీవ్రమైన మంటతో పాటు రక్తం, నీళ్లు ధారలాగా కారుతున్నాయి. పరిస్థితి విషమించిందని గుర్తించిన వైద్యులు వెంటనే ఈ నలుగురికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం కొంత బాధ తగ్గిందని, రక్తం, నీరు కారడం తగ్గాయని బాధితులు పేర్కొన్నారు. వీరితో పాటు గణేష్(8), లలిత(29), రేవంత్(8), సాయిచరణ్(12), గణేష్(10), జయశ్రీ(8), అన్విత్(9), హనీఫ్‌ఖాన్(14), మహ్మద్ హుస్సేన్(38), అబ్దుల్ ఖాదిర్(16), చాంద్‌పాషా(27(, ప్రశాంత్ చంద్ర(23) ఇలా మొత్తం 19.మంది ఇన్‌పేషంట్లుగా సరోజిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల పాటు 50.మందికి వైద్యం అందించామని వైద్య నిపుణులు వివరించారు. ఈ సారి ఎక్కువగా 15.ఏళ్లలోపు చిన్నారులే బాణాసంచా పేలుస్తూ ఎక్కువగా గాయాలపాలయ్యారు. పెద్ద వారిలో కొంత చైతన్యం వచ్చినా, తమ బిడ్డలను జాగ్రత్తగా చూసుకోవడంలో వారు చూపిన నిర్లక్ష్యం చిన్నారుల కంటి చూపుకే ప్రమాదం తీసుకువచ్చిందని డాక్టర్లు అభిప్రాయడ్డారు.

# భోలక్‌పూర్ టింబర్ దుకాణంలో అగ్ని ప్రమాదం

**స్థానికుల అప్రమత్తంతో తప్పిన పెను ప్రమాదం ■ నాలుగు లక్షల వరకు ఆస్తినష్టం**



ఫొటోరైటప్: ప్రమాదానిక సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, అక్టోబర్ 25, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం, భోలక్‌పూర్ డివిజన్‌లోని ఎస్.ఎం. ప్లై ఉడ్ మరియు టింబర్ దుకాణంలో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. దీపావళి పండుగ సందర్భంగా దుకాణంలో ఎవరూ లేకపోవటం వల్ల ఎటువంటి ప్రాణహాని జరుగలేదు. దీనికి సంబంధించి ముషీరాబాద్ ఎస్‌హెచ్ఓ జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్ ప్రధాన రహదారిలో కేర్ హాస్పటల్‌కు, ఆర్యవైశ్య భవన్‌కు మధ్యలో ఎస్.ఎం. ప్లైవుడ్ మరియు టింబర్ దుకాణం ఉంది. మంగళవారం తెల్లవారుఝామున మూసి ఉన్న దుకాణం నుండి పొగ బయటకు వస్తూ ఉండటం గమనించిన స్థానికులు స్థానిక పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. స్థానికుల నుండి సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలి చేరకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే మంటలు దట్టంగా వ్యాపించటంతో నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో ఎట్టకేలకు మంటలను అదుపుచేశారు. ఒక్కసారిగా పొగ వ్యాపించటంతో కేర్ ఆసుపత్రిలోని సిబ్బంది, ఆర్యవైశ్య హాస్టల్‌లో ఉండే విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. దుకాణం యజమాని ధీరజ్ పటేల్ నుండి వివరాలు సేకరించామని, అగ్ని ప్రమాదం వల్ల దాదాపు నాలుగు లక్షల వరకు ఆస్థి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నట్లు సీఐ తెలిపారు. అగ్ని ప్రమాదానికి కారణం షార్ట్‌సెర్క్యూటా లేక బాణాసంచానా అనే విషయం ఇంకా తెలియరాలేదు. విషయం తెలిసిన వెంటనే చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి సంఘటనా స్థలికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.

**ప్రమాద స్థలిని స్వయంగా పరిశీలించిన నాయకులు..** టింబర్ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్‌నేత అంజన్‌కుమార్ యాదవ్, మాజీ కార్పోరేటర్ వాజిద్‌హుస్సేన్, టీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహా, బీజేపీ నాయకులు రమేష్‌రాం తదితరులు ప్రమాద స్థలిని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరచుగా టింబర్ దుకాణాలలో అగ్నిప్రమాదాలు జరగటం భయాందోళన కలిగిస్తోందని, జనావాసాల మధ్య ఉన్న టింబర్ దుకాణాలను వేరే ప్రాంతాలకు తరలించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వం మూఢ నమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకురావాలి




కాలేజ్ ముందు భోజనం చేస్తున్న పలువురు

తార్నాక, అక్టోబర్ 25 ప్రభాతవార్త: మూఢ నమ్మకాల నిర్మూలన చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని మూఢనమ్మ కాల చట్ట సాధన సమితి డిమాండ్ చేసింది. మూఢనమ్మకాల చట్ట సాధన సమితి ఆధ్వర్యంలో ఓ.యూ ఆర్ట్స్ కాలే జ్ ఎదుట పలువురు గ్రహణ సూర్యుడితో భోజనం చేసే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సూర్యగ్రహణం సంద ర్భంగా గ్రహాల పట్ల ప్రజలకు ఉండే భయాన్ని, అపోహాలు తొలగించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సమితి ప్రతినిధులు చెప్పారు.

## దీపావళి సంబరాల్లో పాల్గొన్న మంత్రి తలసాని



దీపావళి వేడుకల్లో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబం

కంటోన్మెంట్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: దీపావళి పర్వదినాన్ని పురస్కరిం చుకొని సోమవారం రాత్రి వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో నిర్వహించిన దీపావళి సంబరాల్లో రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సికింద్రాబాద్ పార్లమెంట్ టీఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లు వారి కుటుంబ సభ్యులతో బాణ సంచా కాల్చారు. మనుమడు సాయి తారక్ మంత్రితో స్వయంగా దగ్గరుండి క్రాకర్స్‌ను కాల్పించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పది : జంపనప్రతాప్

**కంటోన్మెంట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని, అందు వల్ల పేదలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్య ను పురస్కరించు కొని సోమవారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్ నల్లపోచమ్మ దేవాలయం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మాన్ని అయన ప్రారంభించారు. ఈ సం దర్భంగా జంపన మాట్లాడుతూ దీపావళి అష్టలక్ష్మీ కొలువై సిరి సంపదలను భోగ భాగ్యాలను అందించాలని అమ్మవారిని వే డుకున్నట్లు జంపన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు నర్సింహ్మా, అజిత్ కళ్యాణ్, నరేందర్, శ్రీకాంత్, కరన్‌సింగ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**చిన్నతోకట్టలో :** అమావాస్యను పురస్కరించుకొని చిన్నతోకట్ట కట్ట మైసమ్మ ఆలయంలో జాజుల క్రాంతి, జాజుల సాయి విజయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జంపనప్రతాప్ ప్రారంభించారు.

## టీడీపీ పటిష్టతకు విశేషకృషి

**సికింద్రాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ నియోజకవర్గంలో టీడీపీని పటిష్టపరిచేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని ఆపార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జీ వల్లారపు శ్రీనివాస్ కుమార్ తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో సికింద్రాబాద్ నియోజకవర్గం నాయకులు ప్రత్యేకంగా కలిశారు. పార్టీ అభివృద్ధికి తాము చేస్తున్న కృషిని చంద్రాబాబు నాయుడుకు వివరించారు. ఆయన సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతినెల క్రమం తప్పకుండా సమావేశాలు జరుపుకుని సమన్వయంతో వ్యవహరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు జీవీ కృష్ణారావు, శ్రీశైలం, వెంకటస్వామీ, శ్రీనివాస్, చందర్ ముదిరాజ్, బండి మురళికృష్ణా, నటరాజ్, రవి, మురళి, విక్రమ్‌లు పాల్గొన్నారు.

## నార్సింగిలో కన్నుల పండువగా 'సదర్'

**నార్సింగి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** గండిపేట్ మండలంలోని నార్సింగిలో యాదవులు చేపట్టిన "సదర్" ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. యాదవులు తమ దున్నపోతులను అందంగా అలంకరించి వాటితో డప్పుల దర్వుకు అనుగుణంగా నృత్యాలు చేయించారు. దున్నపోతు రెండు కాళ్లను ఎదపై పెట్టుకొని యాదవ సోదరులు చేసిన పలు సాహసోపేతమైన నృత్యాలు అబ్బురపరిచాయి. వ్యవసాయం, పశు సంపద అంతరించిపోతున్న తరుణంలో సైతం దున్నపోతులను అందంగా అలంకరించి, పుర వీధుల నుంచి భారీ ఊరేగింపు చేసి నిర్వహించిన సదర్ ఉత్సవాలు చిన్నా, పెద్దలందరిని అలరించాయి. నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదర్ వేడుకలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని యువతతో కలిసి ఆడిపాడారు. ఈ వేడుకల్లో ప్రముఖ హాస్య నటులు శివారెడ్డి, బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, గండిపేట్ మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు గొల్ల నాగేష్ యాదవ్, మేకల ప్రవీణ్ యాదవ్, పొన్న రమేష్, పత్తి శ్రీకాంత్, రాజేష్‌లతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.



ఊరేగింపులో పాల్గొన్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ తదితరులు

## నార్సింగి సదర్ వేడుకల్లో ఘర్షణ

### - ఒకరిపై మరొకరు దాడులు
### - ఇరువర్గాలకు చెందిన 20మందిపై కేసులు

**నార్సింగి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** దీపవళి పర్వదినం రోజు నార్సింగి గ్రామంలో జరిగిన సదర్ వేడుకలు దాడులు, ప్రతి దాడులతో ముగిశాయి. సోమవారం రాత్రి ఎనమిది గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు కన్నుల పండవగా, వైభవంగా జరిగిన ఈ సదర్ వేడుకల్లో ఒక్కసారిగా ఘర్షణ చెలరేగింది. గ్రామానికి చెందిన ఇద్దరు బడా రాజకీయ నాయకులు తమ అనుచరగణం, బంధువర్గంతో బాహాబాహీకి దిగడంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. అప్పటి వరకు ఆడి పాడిన ప్రజలు గొడవల కారణంగా పరుగులు పెట్టారు. ఒకరిపై మరొకరు రాళ్లతో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో గండిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ ముక్కు, కన్ను పైభాగంలో రక్తపు గాయాలయ్యాయి. తృటిలో కంటికి ప్రమాదం తప్పింది. ఎవరు ఎవరిపై రాళ్లు విసురుతున్నారో తెలియక ఇరు వర్గాలకు చెందిన వారు చెల్లా చెదరయ్యారు. ప్రత్యర్థుల దాడుల్లో బలమైన గాయాలైన ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ గొడవ పడుతున్న వారందరిని చెదరగొట్టారు. గాయాలపాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. గొడవలు పెద్దవి కాకుండా ఉండేందుకు గట్టి బందోబస్తును నిర్వహించారు.



గాయపడ్డ క్యాతం అశోక్ యాదవ్



వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ శివకుమార్

**నాపై అకారణంగా దాడి చేశారు : అశోక్ యాదవ్**

సోమవారం అర్ధరాత్రి ఒకటిన్నర గంటల ప్రాంతంలో సదర్ వేడుకలు ముగుస్తున్న సమయంలోనే తన ఇంటి ముందు గొడవ పడ్డట్లు శబ్దాలు వినిపించాయి. అప్పటికే నిద్రపోయిన నేను నా ఇంటి గేటుపై, తలుపుపై రాళ్లతో కొట్టడం వలన మెలుకువ వచ్చి, గొడవ పడుతున్న వారిని విడిపించాలని గేటు తెరుచుకొని బయటకు వచ్చాను. ఒక్కసారిగా వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు నాపై రాళ్లదాడి చేశారు. ఎవరు గొడవ పడుతున్నారు? ఎందుకు గొడవ పడుతున్నారో? అప్పటి వరకు నాకు అర్థం కాలేదు. నాపై దాడికి పాల్పడిన వెంటనే నేడు పోలీసులకు సమాచారం ఇచ్చాను. పోలీసులు వచ్చి నా ఇంటి ముందు గొడవ పడుతున్న వారిని చెదరగొట్టారు. నాపై, నా కుటుంబ సభ్యులపై కావాలనే వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు దాడులు చేస్తున్నారు. మరోమారు ఇలాంటి ఘటనలు జరుగకుండా ఉండేలా పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరామని అశోక్ యాదవ్ తెలిపారు.

**ముందస్తు ప్రణాలికతోనే మాపై దాడి చేశారు : వెంకటేష్ యాదవ్**

ముందస్తు ప్రణాలికతోనే మా కుటుంబ సభ్యులపై అశోక్ యాదవ్ తన అనుచరులు, రౌడీలతో దాడి చేయించారని నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. ఓల్డ్‌సిటీకి చెందిన 30.మందిని అర్ధరాత్రి వరకు అశోక్ యాదవ్ తన ఇంటిలో పెట్టుకోవాల్సిన అవసరం ఏముందని వెంకటేష్ యాదవ్ ప్రశ్నించారు. గతంలో కూడా కొమురవెల్లిలో సైతం ఇలాగే మా కుటుంబ సభ్యులపై అశోక్ యాదవ్ దాడి చేశారని, మా గ్రామానికి చెందిన నా అనుచరుడిపై హత్యాయత్నం చేశారని, ఇన్నిమార్లు గొడవలు పడుతున్నా పోలీసులు అతడిపై రౌడీషీట్ పెట్టకపోవడం వల్లనే మళ్లీ ఇప్పుడు గొడవ చేశాడని వెంకటేష్ యాదవ్ ఆరోపించారు. రాజకీయంగా నా ఎదుగుదలను చూసి ఓర్వలేకనే పదే పదే ఇలా నాపై గొడవలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నార్సింగిలో ప్రశాంత వాతావరణంను చెడగొడుతున్న అశోక్ యాదవ్‌పై ఈ సారి పోలీసు ఉన్నతాధికారులు స్పందించి కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామని వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు.

**పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది : ఇన్‌స్పెక్టర్**

నార్సింగిలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపారు. సదర్ వేడుకల అనంతరం సోమవారం అర్ధరాత్రి ఒకరిపై మరొకరు దాడులు చేసుకుంటున్నట్లు మాకు సమాచారం వచ్చిందని, వెంటనే అక్కడికెళ్లి అందరిని చెదరగొట్టి పరిస్థితిని చక్కబెట్టామన్నారు. ఈ దాడి వెనుకాల రాజకీయ కోణం లేదని, రెండు కుటుంబాల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా జరిగినట్లు మా ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. గొడవ జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ను పరిశీలిస్తున్నామని, ఎవరెవరు గొడవలో పాల్గొన్నారు? ఎవరిది తప్పు? అన్న అంశాలను త్వరలోనే తేలుస్తామన్నారు. ప్రస్తుతం ఉదయ్, సాయి, సతీష్, విజయ్, విశాల్, రాహూల్‌లతో పాటు మొత్తం 20 మందిపై 448, 324, 34ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మీడియాకు వివరించారు.

## చిన్నారులకు టపాసుల అందజేత



టపాసులు అందజేస్తున్న దృశ్యం

**గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** దీపావళి పండుగను పురస్కరించుకుని స్వచ్ఛంద సంస్థకు చెందిన నిర్వాహకురాలు స్వయంగా నవజీవన్ అనాథ ఆశ్రమంలో చిన్నారులకు స్వీట్లు, టపాసులను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒకరు అనాథ చిన్నారులకు తమ వంతు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నేటి రాత్రి అమీర్‌పేటలో 'యాదవ సమ్మేళనం,గోపూజ'

**సైఫాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** అమీర్‌పేట యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ రాత్రి అమీర్‌పేట ఎక్స్ రోడ్‌లో 'సదర్ సమ్మేళనం–గోపూజ' కార్యక్రమం జరుగుతుందని సంఘం తెలిపింది. రాత్రి తోమ్మిదిన్నర గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో అఖండ సినిమాలోని ఎద్దులు (కృష్ణా, అర్జున్‌లు) వస్తాయని ఆదే విధంగా ఉత్సవంలో, పూజలో పలువురు సినీ నటులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులతోపాటు ప్రజా ప్రతినిధులు, వివిద సంఘాల నాయకులు పాల్గొంటారని సంఘం అధ్యక్షుడు గోంటి కుమార్‌చౌదరియాదవ్, నిర్వహకులు ముత్యాల సత్యానారాయణయాదవ్, ఆల్ ఇండియా యాదవ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు బోంతు శ్రీదేవియాదవ్ వివరించారు. సుమన్, విజయశాంతి, జీవితరాజశేఖర్, నరేష్, గిరిబాబు, కరాటే కళ్యాణి, శ్రీకర ణ్, పృధ్వీరాజ్, ప్రజా గాయకుడు గద్దర్, సింగర్స్ మౌనికయాదవ్, స్వర్ణయాదవ్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపిలు అసదుద్దీన్‌ఓవైసి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మాగంటి గోపినాధ్, పార్లమెంట్ మాజీ సభ్యులు వివేక్ వెంకట్‌స్వామి, మందడి అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ మంత్రులు సి.కృష్ణయాదవ్, జూపల్లి కృష్ణారావు, జిల్లెల చిన్నారెడ్డి, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ప్రజల సంక్షేమమే లక్ష్యం

### - కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్



డ్రైనేజీ గురించి మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** ఎప్పటికప్పుడు డ్రైనేజి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల సంక్షేమ మం కోసం పా టుపడటం లక్ష్యంగా పనిచేస్తు న్నా మని హిమాయత్ నగర్ డివిజన్ కా ర్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీరామ న్‌గౌడ్ చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటే దోమలు పెరిగి విష జ్వరాలు సంభవి స్తాయని, దీంతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతారని, ప్రజల క్షేమమే మన కర్తవ్యంగా భావించి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు పనిచే యాలని ఆమె విజ్ఞప్తి చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్‌లోని స్ట్రీట్ నెం బరు 14 లోగల ఆదర్శ్‌బస్తీలో ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీ పొంగి పోర్లడంతో ఆమె మంగళవారం బస్తీలో పర్యటించారు. వెంటనే జలమండ లి అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. బస్తీలో ఆమెతోపాటు జలమండలి అధికారులు సన్యాసిరావు, మహేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు నర్సింగ్‌గౌడ్, మహేష్, శ్రీహరి, అఖిల్, శేఖర్, హితేష్ తదితరులు పాల్గొన్నారు.



సత్కరిస్తున్న దామోదర్‌గుప్త, రమణారావు, దైవజ్ఞశర్మ, లలితారావు

## సంఘసేవకుడుగా ప్రపంచ రికార్డులో బి.ధర్మారావు

**రవీంద్రభారతి, అక్టోబరు 25, ప్రభాతవార్త :** కరోనా కష్టకాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో 650మంది సిబ్బందితో కలిసి 18 ఆస్పత్రుల లోని కొవిడ్ బాధితులకు ఆహారం, మాస్కులు, శానిటైజర్లు, పండ్లు అందించడంతోపాటు బాధిత కుటుంబాల విద్యార్థులకు చదువుతోపాటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, చలితో బాధపడుతున్న నిర్భాగ్యులకు దుప్పట్ల పంపిణీ, యువత పెళ్లిళ్లకు సహాయం అందించడమే కాకుండా కొవిడ్‌తో చనిపోయిన వారి కుటుంబ సభ్యులు పట్టించుకోకుండా వదిలిపోయిన సందర్భాల్లో ఆయా పురపాలక సంస్థల వారికి సహకరిస్తూ రెండువందలకుపైగా శవాలకు దహన సంస్కారాలు జరిపించి తన సామాజిక, సంఘసేవను నిరూపించుకొన్న లిఖిత ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఎండి బి.ధర్మారావు సంఘసేవకు గుర్తించి సోషల్ యాక్టివిస్ట్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రపంచ రికార్డ్‌లో నమోదైన ధృవపత్రాన్ని భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబిసి ఫౌండేషన్‌ల సంయుక్త నిర్వహణలో రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో విచ్చేసిన ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త, విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, డా. పసుమర్తి శేషుబాబు, లయన్ లలితారావు, సంస్థ భారత ప్రతినిధి, భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు చేతులమీదుగా ఘనంగా సత్కరించి అందజేసి సమాజంలో ఎన్నోరకాల ఉచిత సేవలందిస్తూ ఉన్నతలక్ష్యం, మంచిమనసున్న బి.ధర్మారావును గురించి ఆయన సంఘసేవలను ప్రపంచ రికార్డులో నమోదుచేయడం హర్షదాయకమని కొనియాడారు.

## సదర్ వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం

**కంటోన్మెంట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** దీపావళి పర్వది నాన్ని పురస్కరించుకొని యాదవ్‌లు ప్రతి యేటా జరిగే సదర్ వేడుకలు మారేడ్‌పల్లిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు సదర్ వేడుకల నిర్వాహకులు సీతా సన్నీ యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సన్నీ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం మారేడ్‌పల్లిలో జరిగే సదర్ వేడుకలకు హర్యాన రాష్ట్రం నుంచి దున్నలను తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నేత సి.క్రిష్ణ యాదవ్ (గొల్లకిట్టు)లు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చి ద్రబోయిన్ మహదేవ్ యాదవ్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.



సదర్ వేడుకలకు తీసుకువచ్చిన హర్యాన దున్నలు

## గవర్నర్ తమిళసై దంపతులకు సన్మానం

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** దీపావళి పండుగను పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై దంపతులను మర్యాద పూర్వకంగా బిజెపి తమిళనాడు ఇన్‌చార్జ్ పి. సుధాకర్‌రెడ్డి, జాంబాగ్ డివిజన్‌బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్‌లు కలిశారు. ఈ సందర్భంగా వారు గవర్నర్ తమిళసై దంపతులను శాలువ కప్పి బోకె అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సుధాకర్‌రెడ్డి, రాకేష్‌జైస్వాల్‌లు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** నల్లకుంట డివిజన్‌లో ఒక బాధితురాలు టి.శైలజకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన డబ్బుల చెక్కును డివిజన్ కార్పొరేటర్ అమృత అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులుఇర్ఫాన్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న అమృత

**దీపావళి వేడుకలో పాల్గొన్న మంత్రి తలసాని**

**కంటోన్మెంట్ :** దీపావళి పురస్కరించుకొని సోమవారం రాత్రి వెస్ట్ మారేడ్‌పల్లిలోని మంత్రి తలసాని నివాసంలో సికింద్రాబాద్ పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లు కుటుంబ సభ్యులతో బాణ సంచా కాల్చారు. మంత్రి తలసాని ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా దీపావళి వేడుకలు

**కంటోన్మెంట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ పరిధిలో ఘనంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. దీపావళి పర్వదినా న్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ నేత, తెలంగాణ ఉద్యమ కారుడు పెద్దాల నర్సింహ్మా యాదవ్ మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ యాదవ్, క్రిష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేసిన సిహెచ్.ఆనంద్ కుమార్‌గౌడ్

## ఏడుగుళ్ల అమ్మవారి దేవాలయంలో పూజలు

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** దీపావళి పండుగను పురస్కరించుకుని బజార్‌ఘాట్ ఏడుగుళ్ల అమ్మవారి దేవాలయంలో నాంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ప్రదీప్‌కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## నోబెల్ అపార్టుమెంటు సెల్ టవర్‌కు అగ్ని ప్రమాదం

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మోతీనగర్ ప్రాంతంలోని కళ్యాన్‌నగర్ వెంచర్ త్రీ లో నోబెల్ అపార్టుమెంటుపై ఉన్న సెల్ టవర్ అగ్ని ప్రమాదానికి గురిఅయింది. దీపావళి సందర్భంగా సోమవారం రాత్రి అపార్టుమెంటు వాసులు బాణా సంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకుంటుండగా రాకెట్ పేల్చడంతో సెల్ టవర్‌పైన రాకెట్ బానాల నిప్పు రవ్వలు తగిలి షాట్ సర్క్యూట్ అయింది. దీనితో పెద్ద శబ్దం రాగా చుట్టు ప్రక్కల ప్రజలంతా అపార్టుమెంటు వాసులతో పాటు భయాందోళనకు గురిఅయ్యారు. విషయాన్ని అగ్ని మాపక సిబ్బందికి పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్‌లతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. దాదాపు 3లక్షల వరకు ఆస్తినష్టం జరిగింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అపార్టుమెంటు వాసులు నిర్లక్ష్యంగా బాణా సంచాలు కాల్చడంపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ప్రజా అభివృద్ధి కోసం ఎప్పటికపుడు నిదులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లి హిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాధ్ అన్నారు. మంగళవారం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ రహ్మత్‌నగర్‌లో రూ.39 లక్షల వ్యయంతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ దేదిప్య విజయ్‌కుమార్‌తో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల అభివృద్ధికోసం పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తిచేసేందుకు తగిన విధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌ముదిరాజ్ వేణు శ్యామ్‌రావ్ ముదిరాజ్, వేణుగోపాల్ యాదవ్, గజ్జల బాలకృష్ణ, పవన్‌ముదిరాజ్, సత్యనారాయణ, కిట్టు, అజ్జుసింగ్, తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మాగంటిగోపినాద్

## భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డుల అందజేత

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** అమావాస్య రోజున భవన నిర్మాణ కార్మికులు ఎట్టిపరిస్థితుల్లోను పనులను బంద్ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అహ్మద్ అన్నారు. మంగళవారం అమావాస్య సందర్భంగా హెచ్‌ఎఫ్‌నగర్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని అన్నారు. నియోజక వర్గం పరిదిలో కార్మికుల కోసం కార్యాలయ భవనం కోసం సెలవు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే మాగంటిగోపినాధ్‌ను కార్పొరేటర్ సిఎన్‌రెడ్డిని కోరడం జరిగిందని అన్నారు. తమ కార్మికులు తప్పనిసరిగా యూనియన్ సభ్యత్వం తీసుకుని గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. దీపావళి వేడుకలు సందర్భంగా కార్మికులందరికి యూనియన్ తరపున మిఠాయి పాకిట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఛైర్మన్ యాదగిరి, ముజీబ్, ఫారుక్, బంగారి, కొలన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గుర్తింపుకార్డులను అందజేస్తున్న మహ్మద్‌అహ్మద్

## వడ్డేపల్లి రాజేశ్వరరావుకు అభినందనల వెల్లువ

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ఇటీవల బిజెపిలో చేరిన కూకట్‌పల్లికి చెందిన సీనియర్ నాయకులు తిరులమ తిరుపతి దేవస్థానం బోర్డు ఆడ్వైజరీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును కెపిహెచ్‌బి, కూకట్‌పల్లికి చెందిన పలువురు సీనియర్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పూలబోకె అందజేసి శాలువాతో సత్కరించి బిజెపిలో చేరినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మానాన్న స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావుకు అత్యంత ఆప్తులైన ప్రతి ఒక్కరిని తాను కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్‌బి కాలనీ కూకట్‌పల్లిక చెందిన సీనియర్ నాయకులు రాజేష్‌ప్రభు, వివేకానంద, మూర్తి, శేఖర్, మల్లెపూడి వెంకటేష్, రవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



రాజేశ్వరరావును అభినందిస్తున్న బిజెపి శ్రేణులు

## మొదలైన పద్మాకాలనీ, ఓల్డ్ నల్లకుంట వంతెన నిర్మాణ పనులు

వార్త ప్రభావం



పనులు ప్రారంభించిన దృశ్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త :** 'నత్తన డకన కొనసాగుతున్న నాలా అభివృద్ధి పనులు, నాలాపై బ్రిడ్జిల నిర్మాణ, ప్రహారీగోడ నిర్మాణ పనుల రీడిజైన్', 'ఎమ్మెల్యేలు సందర్శించినా కూడా ముందుకు సాగని పనులు' పేరుతో రెండు రోజులు 'వార్త' జాతీయ తెలుగు దినపత్రికలో ప్రచూరితమైన వార్తకు అధికారులు స్పందించారు. దీంతో రాత్రి వేళల్లో కూడా పనులను ప్రారంభించి పూర్తి చేయాలని నిర్ణయించారు. గత రెండు రోజుల నుంచి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ అక్కడే ఉండి పనుల వేగవంతానికి చర్యలకు ఉపక్రమించారు. పెద్ద పెద్ద జేసీబీలను గంటకు రూ.10వేల రెంట్‌తో తీసుకు వచ్చి పను లను పూర్తి చేస్తున్నారు. అంతా అనుకూలిస్తే 9 నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు.

## సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండి శ్రీధర్‌రావు మీద గచ్చిబౌలిలో మరోకేసు

### కెఎంకె ఈవెంట్ సిబ్బందిపై అనుచరులతో దాడి
### పరస్పరం ఫిర్యాదులు - ఇరువర్గాల మీద కేసులు నమోదు

**గచ్చిబౌలి, అక్టోబరు 25, ప్రభాతవార్త :** సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ శ్రీధర్‌రావు మీద గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో మరోకేసు నమోదైంది. గతంలో గచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదైన శ్రీధర్‌రావును గతకొంత కాలం క్రితం గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా సంధ్య కన్వెన్షన్‌లో ఈవెంట్ చేపడుతున్న కెఎంకె ఈవెంట్ సిబ్బందిపై శ్రీధర్‌రావు తన అనుచరులతో దాడులు చేయించడం వివాదస్పదంగా మారింది. రెండు వర్గాల వారు ఒకరిమీద ఒకరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసుకోవడంతో ఇరువర్గాల మీద పోలీసులు కేసు నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... వనపర్తికి చెందిన పూచల భాస్కర్‌రెడ్డి గచ్చిబౌలిలోని కెఎంకె ఈవెంట్ మేనేజిమెంట్‌లో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. కెఎంకె సంస్థ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో ఈవెంట్ ఆర్గనైజ్ చేస్తుంది. కాగా సంధ్య కన్‌స్ట్రక్షన్స్‌పై వివాదాలతో కెఎంకెతో సంధ్య ఎండీ శ్రీధర్‌రావుకు గొడవలు జరుగుతున్నాయి. కిచెన్ విషయంలో కెఎంకె సంస్థకు, సంధ్య ఎండీ శ్రీధర్‌రావుల మధ్య వివాదం కొనసాగుతుండగా, ఇరువర్గాలు ఇప్పటికే పలుమార్లు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసుకున్నాయి. కాగా ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో శ్రీధర్‌రావు, వెంకటేష్ తన అనుచరులతో సంధ్య కన్వెన్షన్‌కు వచ్చి తన మీద దాడి చేసి గాయపరిచాడని ఎలక్ట్రిషియన్ భాస్కర్‌రెడ్డి పిర్యాదు చేయగా, కన్వెన్షన్ కిచెన్‌ను పరిశీలిస్తుండగా భాస్కర్‌రెడ్డితో పాటు మరో 10మంది శ్రీధర్‌రావుపై దాడికి ప్రయత్నించారని, అడ్డుకున్న తనమీద దాడి చేసి గాయపరిచారని వెంకటేష్ గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశాడు. దీంతో ఇరువర్గాల పిర్యాదులను స్వీకరించిన గచ్చిబౌలి పోలీసులు రెండు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయండి

**చార్మినార్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో నవంబరు 1న రాహుల్ గాంధీ నిర్వహించనున్న భారత్ జోడో యాత్రలోప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొని విజయవంతం చేయాలని హైదరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ కాంటెస్ట్ అభ్యర్థి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ ఖాన్ అన్నారు. ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గాంధీ భవన్ నుంచి చార్మినార్ నియోజకవర్గం హుస్సేనీఆలం మూసాబౌలి వరకు జెంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత ఎంపి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర చార్మినార్‌తో పాటు పలు ప్రాంతాలలో కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శైలేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ధరలను అదుపు చేయటంలో విఫలమైందని తెలిపారు.

## ధనదాహం తీరని టీఆర్ఎస్ నేతలు : శ్రీవాణి



విఎంహోమ్‌లో కార్పొరేటర్ తదితరులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ధనదాహం తీరని టీఆర్ఎస్ నేతలు విఎంహోమ్ స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ ఆరోపించారు. విఎంహోమ్ అనాలా స్కాం హోమ్ అనాలా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కార్పొరేటర్ విఎంహోమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోమ్ నిర్వహణ కోసం సంవత్సరానికి కోట్ల రూపాయల నిధులు వస్తున్నాయని, సినిమా షూటింగ్‌ల పేరుతో కూడా వస్తున్న నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ప్రశ్నించారు. కోట్ల రూపాయలు వస్తున్నప్పటికీ కనీస మౌలిక వసతులు హోమ్‌లో లేవని పందులు సంచరిస్తున్నాయని ప్రహరీగోడ ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. రూ.30వేలు ఫీజులు వసలు చేస్తున్న ప్రైవేట్ పోలీస్‌ట్రైనింగ్ కోసం అనాథ విద్యార్థి స్థలాన్ని ఎందుకు వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహణ లేక విఎంహోమ్ డ్రగ్స్‌వాడే యువతకు, పందులకు, పోకిరిలకు, లవర్స్‌కు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 25శాతం భూమిని అనాథ పిల్లలకు గోల్డ్ క్లాస్ సౌకర్యాలు కల్పించి, ప్రజల కొరకు వాకింగ్‌ట్రాక్, క్రికెట్‌గ్రౌండ్, మంచినీరు, మరుగుదిడ్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మందుల శ్రీధర్‌రాజ్, మూర్తి, బి.సురేష్, లావణ్య పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికలలో టిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం : ఎమ్మెల్యే మైనంపల్లి



మునుగోడు ఎన్నికల ప్రచారంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

**నేరెడ్‌మెట్ అక్టోబర్ 25 ప్రభాతవార:** మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం మునుగోడు నియోజకవర్గంలోని ధర్మోజి గూడలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పెద్ద సంఖ్యలో ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు వాటిని వివరిస్తూ, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేద ప్రజలు అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటేసి భారీ మెజార్టీ అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలు అద్భుతం : ఉప్పల



సదర్ ఉత్సవాల్లో దున్నపోతులతో సురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** సదర్ ఉత్సవాలు నిర్వహించడం అద్భుతమని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు.కొత్తపేట గ్రామంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు ఉప్పల శ్రీనివాస్‌గుప్తాతోపాటు కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్, మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, కొత్తపేట డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ పాల్గొనగా వారిని నిర్వాహకులు తోట కృష్ణయాదవ్, తోట శ్రీనివాస్‌యాదవ్, తోట మహేష్‌యాదవ్, పి.గోపాల్‌యాదవ్ తలపాగా చుట్టి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

**నాగోల్‌లో...** నాగోల్ గ్రామంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల అరుణ సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దున్నపోతులను అలంకరించి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా నాగోల్‌లోని వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఉత్సవాలలో దున్నపోతులను అలంకరించి విన్యాసాలను చేయించారు.

## సేవా కార్యక్రమాలు అభినందనీయం : హరికృష్ణయ్య



హరికృష్ణయ్యకు జ్ఞాపికను అందజేస్తున్న విజయరంగా

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ నిరుపేదలకు చేయూతను అందించాలని సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ హరికృష్ణయ్య సూచించారు. హరికృష్ణయ్యను మంగళవారం డాక్టర్ బి.విజయరంగా ఆధ్వర్యంలో కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంధ సంస్థలు నిరంతరం స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, హరితహారం కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్‌ఎర్త్ ఫౌండేషన్ చైర్మన్ టి.సురేందర్, సమత సేవ సొసైటి చైర్మన్ జి.మంజుకుమార్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి



సీసీరోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న ఉపేందర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్ అక్టోబర్ 25 ప్రభాతవార్త:** నేరెడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ భగత్‌సింగ్ నగర్‌లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం మల్కాజిగిరిసర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి స్థానికనాయకులు, కార్యకర్తలతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను నాణ్యమైన వస్తువులను వినియోగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సంబంధిత కాంట్రాక్టర్‌కు తెలిపారు. ఎటువంటి లోపం జరిగినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సృజన, వర్క్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ నాయక్, నాయకులు చెన్నారెడ్డి, మహేష్, మోహన్, కిశోర్, గోపి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఉత్పత్తులపై జిఎస్టీ ఎత్తివేయాలి : బేతి



చేనేత ఉత్పత్తులపై జిఎస్టీ ఎత్తివేయాలని రాసిన పోస్టుకార్డు చూపిస్తున్న ఎమ్మెల్యే బేతి

**ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ ఎత్తివేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం చేనేత ఉత్పత్తులపై జిఎస్టీ ఎత్తివేయాలని కోరుతూ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రధాని మోడీకి పోస్టుకార్డు రాసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం ఐదు శాతం జిఎస్టీ వేస్తుందని, దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు పోస్టుకార్డుల ద్వారా తమ నిరసనలు తెలియజేయాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి ప్రజలు ఉత్తరాలు రాసి ప్రధాని మోడీకి పంపుతున్నారన్నారు.

## భాగ్యనగర్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: మర్రి నర్సింహారెడ్డి



మేలు రకం శనగ విత్తనాలను అందజేస్తున్న భాగ్యనగర్ చైర్మన్ నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం అందిస్తున్నసేవలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ సొసైటీ భవనంలో మంగళవారం సొసైటీ మేనేజర్ పిండి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో కలిసి శనగ విత్తన విక్రయాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే రైతుల సేవలో భాగ్యనగర్ సొసైటీ ముందుంటుందని స్పష్టం చేశారు. రైతులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లారెడ్డి, తోట ప్రతాప్‌రెడ్డి, రైతులు యాతం శ్రీశైలం యాదవ్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు 24 గంటలు వైద్య సేవలు అందించాలి : జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్



నారపల్లి పీహెచ్‌సిని పరిశీలిస్తున్న జిల్లా వైదఆ్యధికారి పుట్ల శ్రీనివాస్..

**నేరెడ్‌మెట్ అక్టోబర్ 25 ప్రభాతవార:** మేడ్చెల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మంగళవారం జిల్లా పరిధిలోని నారపల్లి పీహెచ్‌సిని సందర్శించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు, ఓపి, ఐపి, స్టాక్, జెస్‌వై,జెఎస్ఎస్‌కె,ఏఎన్‌సి, ఇమ్యూనైజేషన్ రిజిస్టర్‌లను పరిశీలించారు. పీహెచ్‌సిలోని పారిశుద్ధ్యం, ఫార్మసీ స్టోర్ రూమ్, ల్యాబ్, డెలవరి రూమ్, ఇన్-పేషెంట్ రూమ్‌లను తనిఖీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీలో లోటుపాట్లు చాలా ఉన్నాయని పీహెచ్‌సీ సిబ్బంది పై మండిపడ్డారు. వెంటనే వాటిని సరిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. గర్భిణీ, రోగులకు 24గంలు ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ఎటువంటి లోపం జరిగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామాటి దాసరి జగన్ కుటుంబాన్ని ఆదుకోవాలి: ప్రజా సంఘాలు



కార్పొరేషన్ ఎదుట సంతాప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రజా సంఘాలు

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతి చెందిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కామాటి కార్మికుడు దాసరి జగన్ కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు అనుబంధ సంస్థ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కమీషనర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం యూనియన్ నాయకులు బాలాపూర్ మండల సిఐటియు అధ్యక్షుడు దాసరి బాబుతో కలిసి కమీషనర్ నాగేశ్వర్‌రావుకు ఒక వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో మృతి చెందిన జగన్ కుటుంబానికి ఇప్పటి వరకు ఎలాంటి సాయం అందలేదనీ దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కమీషనర్, మేయర్, డిప్యూటీ మేయర్‌లు స్పందించి జగన్ కుటుంబలో ఒకరికి ఉద్యోగం కల్పించి కార్మికుల చట్టాన్ని అనుసరించి ఆర్థిక సాయం, ఇతర ప్రయోజనాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీధర్, సిహెచ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నేత చిన్నకు ఎమ్మెల్యే పరామర్శ

**రామంతాపూర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత వేముల చిన్న ప్రేమ్‌కుమార్ తల్లి వేముల లక్ష్మమ్మ ఇటీల మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి వేముల చిన్న ఇంటికి చేరుకుని ఆయనను పరామర్శించారు. వేముల చిన్న కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు రేపాక కుమారస్వామి, సంపత్‌రావు, రుద్రాల నరసింహా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆత్మ విశ్వాసం: ఇన్స్‌పెక్టర్ మహేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** క్రీడలతో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్, కబడ్డీ జాతీయ మాజీ క్రీడాకారుడు మద్ది మహేందర్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జనతా కాంప్లెక్స్ సమీపంలో అక్కి ఈశ్వర్‌గౌడ్ ఏర్పాటు చేసిన క్రిక్ స్పోర్ట్స్ స్టోర్స్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందనీ అంతే కాకుండా మనోధైర్యం కూడా పెరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేడు నాగోల్ ఫ్లై ఓవర్ ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

### రూ.150కోట్లతో నిర్మించిన ఫ్లైఓవర్ అందుబాటులోకి - ట్రాఫిక్ ఇబ్బందులు తొలగుతాయి: ఎమ్మెల్యే



ఫ్లై ఓవర్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, చిత్రంలో ఫ్లైఓవర్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** నాగోల్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించనున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మంగళవారం ఫ్లైఓవర్ పై ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.150కోట్ల వ్యయంతో నూతన ఫ్లైఓవర్ నిర్మాణపనులను చేపట్టడం జరిగిందన్నారు. భూసేకరణ, యుటిలిటీ షిఫ్టింగ్‌కు రూ.150కోట్లు వ్యయం కాగా అందులో రూ.69 కోట్ల వ్యాయామంతో 200ఫిట్ల వెడల్పుతో 990మీటర్ల పొడవునా ఫ్లైఓవర్ కారిడార్ను నిర్మించ మన్నారు. 23 పిల్లర్స్, 22 స్పాన్సుతో 600మీటర్ల వయడక్ట్ పొజిషన్, 300 మీటర్ల అప్రోచ్ పొడవుతో ఆర్ఇ వాల్‌తో రెండు మార్గాలతో నిర్మించడం జరిగిందన్నారు. ఫ్లైఓవర్ బుధవారం నుంచి అందుబాటులోకి వస్తుందని, దీంతో నాగోలు ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు విముక్తి లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ ఫ్లైఓవర్ వల్ల శంషాబాద్ విమానాశ్రయం, సికింద్రాబాద్, ఉప్పల్, ఎల్బీనగర్, యాదాద్రి ప్రాంతాలకు వెళ్లేవారికి ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంలో స్కై ఓవర్‌లు, ఫ్లై ఓవర్‌లు పెద్ద ఎత్తున నిర్మించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

**ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అధికారులు...** బుధవారం ప్రారంభం కానున్న నాగోల్ ఫ్లైఓవర్‌ను అధికారులు పరిశీలించారు. మంత్రి కేటీఆర్ హాజరుకానుండడంతో హయాత్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ మారుతిదివాకర్, ఎస్ఆర్‌డిపి, పోలీస్ అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.

# రామంతాపూర్‌లో ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం



సదర్ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు



సదర్ సమ్మేళనంలో పాల్గొన్న లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో దీపావళి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. రామంతాపూర్ గోఖలేనగర్, శ్రీనివాసపురం, వివేక్‌నగర్, పాత రామంతాపూర్‌లో యాదవ సోదరులు దున్నపోతులను అలంకరించి ప్రత్యేక అకర్షణగా తీర్చిదిద్ది ప్రదర్శనలు నిర్వహించారు. నిర్వహకులు సర్వ బాబుయాదవ్,సర్వ రాజుయాదవ్, ఆనంద్‌యాదవ్, వల్లపు మల్లేష్ యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, బొడ్డు మల్లయ్య మాదవ్, నరేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్, బొంతు శ్రీదేవియాదవ్, కాంగ్రెస్ పార్టీ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వర్‌రావు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరిగే సదర్ సమ్మేళనంలో యాదవులు ఆనందోత్సవాలతో వేడుకలు జరుపుకోవడం హర్షనీయమన్నారు. యాదవ సోదరులకు ప్రభుత్వం నుంచి తగు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దున్నపోతును అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, ఎం.దయాకర్‌రెడ్డి, సూరం శంకర్, బోసాని పవన్‌కుమార్, బిజెపి నాయకులు రేవు నరసింహ, కుమారస్వామి పలువురు యాదవ సోదరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగకుండా బిజెపి పక్షాన నిలబడాలి : అందెల



ఓటు వేయాలని కోరుతున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** మునుగోడు ఓటర్లు టిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగకుండా బిజెపి పక్షాన నిలబడాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ కోరారు. మంగళవారం ఆయన మునుగోడులోని నేరెళ్ళగ్రామంలో మహిళలు, వృద్ధులు, విద్యార్థులతో సమావేశమై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి ఇతర ప్రలోభాలకు గురి చేసి ఓట్లు పొందాలని చూస్తున్న టిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. బిజెపినే ప్రజలకు సరైన న్యాయం అందిస్తుందనీ ఈ నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు



నాదర్‌గుల్‌లో సదర్ ఉత్సవాల దృశ్యం

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ గ్రామంలో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. యాదవ సంఘాల ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని పూజలు నిర్వహించి సదర్ ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో దున్నపోతుల ప్రదర్శన నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల చందాలతో ఎమ్మెల్యేగా ఎన్నికైన కామ్రేడ్ ఓంకార్ చిరస్మరణీయుడు: పురుషోత్తం



ఓంకార్‌కు నివాళులర్పిస్తున్న కామ్రేడ్ బొద్రమోని పురుషోత్తం తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** సమాజంలో కష్టజీవుల పక్షాన నిలబడి దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మార్కిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) వ్యవస్థాపకుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ చిరస్మరణీయులని ఎంసిపిఐయు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం అన్నారు. బాలాపూర్ మండలంలోని కుర్మల్‌గూడ గ్రామంలోనున్న రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ల ఆధ్వర్యంలో ఓంకార్ 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవించినంత కాలం శ్రమజీవుల పక్షాన నిలబడి తన సర్వస్వాన్ని ప్రజా ఉద్యమాలకు త్యాగం చేసిన మహనుభావుడు ఓంకార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుజాత, ఎఐఎఫ్‌డిఎస్ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్, విద్యార్థి సంఘం నాయకులు కార్తీక్, వరుణ్, ప్రదీప్, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పనుల్లో నాణ్యత పాటించాలి : గీత



డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలోని శివాలయం నుంచి మర్రి చెట్టు వరకు చేపడుతున్న సివరేజీ పైప్‌లైన్ పనులను ఆమె స్థానికులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో సివరేజీ పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యాన్‌హోల్స్ నిర్మాణంలో నాణ్యత పాటించాలని, నిర్లక్ష్యంగా పనులు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, మహుమూద్, మాస శేఖర్, బింగి శ్రీనివాస్, పుష్పరాజ్, సెహనాజ్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డితో రవికుమార్ బేటి

**ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డితో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం రవికుమార్ బేటి అయ్యారు. దీపావళి సందర్భంగా గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ నేత సూరం శంకర్ తదితరులు వై.వి.సుబ్బారెడ్డితో బేటి అయి శుభాకాంక్షలు తెలిపారు. టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డితో తనకు మంచి అనుబంధం ఉందని, పార్టీలకు అతీతంగా ఆయన సేవలు అందిస్తున్నారని తెలిపారు. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి సుబ్బారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలు : మలక్‌పేట టిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీ



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆజం అలీ, అనితానాయక్ తదితరులు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆజం అలీ, విజయానంద్ తదితరులు



కోట్ల శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న వెంకటరమణ తదితరులు

**మలక్‌పేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలు అని మలక్‌పేట నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీ, నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనితానాయక్, వైస్ చైర్మన్ భూమేష్‌లు పేర్కొన్నారు. మలక్‌పేట మార్కెట్‌లో దీపావళి పండుగను పురస్కరించుకుని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైల రవికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు వారు విచ్చేసి మాట్లాడుతూ ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బట్కిరి విద్యానంద్ ఆధ్వర్యంలో మార్కెట్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మైల రవికాంత్, అభిషేకం, ప్రవీణ్‌కుమార్, యాదగిరి, నవీన్, రాముయాదవ్, సల్మాన్‌ఖాన్, లలిత తదితరులు పాల్గొన్నారు.

**వెంకటరమణ ఆధ్వర్యంలో...** అనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ హాజరయ్యారు.